తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, జులై 5, 2025 | సంపుటి-1 సంచిక-205 పేజీలు-12

The Largest Readers Local Digital Daily

## బడిలో తాగునీటి సమస్యకు చెక్

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- తీరిన విద్యార్థుల నీటి కష్టాలు
- పనిచేయని రెండు బోర్లు
- భగీరథ లైన్ నీటి సౌకర్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు




2








# ఉద్యోగం చేయరు.. జీతం వదలరు!

## సంగారెడ్డి విద్యుత్ శాఖలో అధికారిణి నిర్వాకం



- 8 నెలలుగా ఇదే తంతు
- నెలరోజుల సంతకాలు ఒకేరోజు ?
- అడిగేవారు లేరన్న ధీమా
- సహకరిస్తున్న మరో ఉన్నత ఉద్యోగి
- ప్రతిఫలంగా డబ్బుల డిమాండ్
- అధికారిణికి వంత పాడుతున్న కొందరు ఉద్యోగులు
- సీఎండీకి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- ఇంత జరుగుతున్నా మాకేం తెలియదంటున్న అధికారులు
- నిద్రమత్తులో సంగారెడ్డి విద్యుత్ శాఖ
- విద్యుత్ శాఖలో అక్రమార్కులు ఆడిందే ఆట
- అభాసుపాలవుతున్నా పట్టింపు లేదా ?

వివరాలు 3లో

ఏ శాఖలో చూసినా..ఏమున్నది గర్వకారణం...ముందు దగా..వెనుక దగా...కుడి, ఎడమల దగాదగా.. అని ఓ కవి చెప్పిన మాటలు అచ్చుగుద్దినట్లు విద్యుత్ శాఖ అధికారులకు సరిపోతుంది... విధులకు ఎగనామం పెడుతూ.. నెలనెలా ఠంచనుగా వేలల్లో జీతం తీసుకుంటున్నారు.. బాధ్యతాయుతమైన హోదాల్లో ఉంటున్న వ్యక్తులే వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ విధులకు గైర్హాజరు అవుతూ జీతం బిల్లులను అప్పనంగా మెక్కేస్తున్నారు. విధులకు రాకుండానే, పనులు చేయకుండానే జీతం మాత్రం దండుకుంటున్నారు.. ఇదేం అంటే___ అంతా మా ఇష్టం అన్నట్లుగా కొంతమంది తెగించి చెప్పేస్తున్నారు. సన్మార్గంలో పనిచేసే వారు సైతం కొద్దిమంది తీరుతో తప్పటడుగులు వేయాల్సి వస్తోంది.. ఈ తతంగమంతా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో వెలుగు చూసింది.. ఓ అధికారి యథేచ్ఛగా విధులకు ఎగనామం పెడుతూ నెలరోజుల హాజరు వేసుకుంటూ అంతా నా ఇష్టం అన్నట్లు జీతం తీసుకుంటున్నవైనం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.. ఇందుకు మరో అధికారి సహకారం అందిస్తూ అందుకు ప్రతిఫలంగా సదరు ఉద్యోగి నెల జీతం ఆయన అకౌంట్లో వేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి... గత 8 నెలలుగా వ్యవహారం నడుస్తున్నా విద్యుత్ శాఖ ఉన్నతాధికారికి తెలియక పోవడం విడ్డూరంగా ఉంది. సంగారెడ్డి విద్యుత్ శాఖలో వెలుగు చూసిన ఉద్యోగి అవినీతి భాగోతంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం...

(సంగారెడ్డి ప్రతినిధి-సిరి న్యూస్)



5

## ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

- ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్యం
- పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై చర్యలు
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

## సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

- బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి
- ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు



5

## మంచుకొండల్లో.. మంచి భోజనం

అమర్నాథ్ యాత్రికులకు అమృతాహారం

- రుచికరమైన తెలుగు భోజనం అందిస్తున్న సిద్దిపేట వాసులు
- ప్రారంభమైన తెలుగువారి భోజనం
- 2011 సంవత్సరంలో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ
- 15 సంవత్సరాలుగా అలుపెరుగని సేవలు చేస్తున్న అమర్నాథ్ అన్నదాన సేవా సమితి
- పర్యావరణ పరిరక్షణ కోసం మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ
- అయోధ్య బాల రాముని వద్ద కూడా అన్న ప్రసాద వితరణ
- ఆనందం వ్యక్తం చేస్తున్న యాత్రికులు

4



# బడిలో తాగునీటి సమస్యకు చెక్






## సిరి కథనానికి స్పందించిన అధికారులు



**గుమ్మడిదల రూరల్ జూలై 4 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మండల పరిధిలో నల్లవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తీవ్ర మంచి నీటి ఎద్దండి ఏర్పడడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో వచ్చిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టారు గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు బోర్లు పనిచేయకపోవడంతో నీటి కొరత ఏర్పడింది నీరు లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తర్వాత చేతులు కడుక్కోవడానికి మంచినీరు లేకపోవడంతో ఇంటి దగ్గర నుండి వాటర్ బాటిల్ లో తీసుకొచ్చి చేతులు కడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది బాలురు బాలికలు మరుగుదొడ్లు ఉపయోగించాలంటే కూడా నీరు లేక దుర్గంధమైన వాసన వస్తుందని పిల్లలు వాపోయారు నీరు లేక మరుగుదొడ్లను వాడే పరిస్థితి లేక మూసి వేయాల్సిన పరిస్థితి వచ్చింది నల్లవల్లి పాఠశాల ఎంతో విశాలంగా ఉంటుంది ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు బాబురావు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తెలిపిన సమాచారం మేరకు సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో జూన్ 29 నా ప్రచురించడం జరిగింది అందుకు గాను సంబంధిత అధికారులు స్పందించి బడిలో మంచినీరు మరమ్మతులు చేపట్టారు సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో వచ్చిన కథనం ప్రకారం సంబంధిత అధికారులు స్పందించినందుకు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



బడిలో నీటి కష్టాలు.

- తాగు నీటికి విద్యార్థుల అవస్థలు
- నల్లవల్లి ఉన్నత పాఠశాలలో సమస్యల తిష్ట..
- పనిచేయని రెండు బోర్లు
- మధ్యాహ్నం భోజనానికి నీటి కొరత
- మరుగుదొడ్ల వాడే పరిస్థితి లేక ఇక్కట్లు

గుమ్మడిదల రూరల్ జూన్ 29 (సిరిన్యూస్) : గుమ్మడిదల మండల పరిధిలో ని నల్లవల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తీవ్ర మంచి నీటి ఎద్దడి ఏర్పడడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో ఉన్న రెండు బోర్లు పనిచేయకపోవడంతో నీటి కొరత ఏర్పడింది. నీరు లేకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత చేతులు కడుక్కోవడానికి మంచినీళ్లు లేకపోవడంతో ఇంటి దగ్గర నుండి వాటర్ బాటిల్ లో తీసుకొచ్చి చేతులు కడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాలురు బాలికలు మరుగుదొడ్లు ఉపయోగించాలంటే కూడా నీళ్లు లేక దుర్గంధమైన వాసన వస్తుందని పిల్లలు వాపోయారు. నీళ్లు లేక మరుగుదొడ్లను వాడే పరిస్థితి లేక మూసివేయాల్సిన పరిస్థితి వచ్చింది. నల్లవల్లి పాఠశాల ఆవరణం ఎంతో విశాలంగా ఉంటుంది. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని నిరుపయోగంగా ఉన్న బోరును మరమ్మత్తులు చేయించి విద్యార్థులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది



- డిఎన్ఏ రిపోర్టుల ద్వారా గుర్తింపు ప్రక్రియ వేగవంతం
- బాధిత కుటుంబాలకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రభుత్వం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** పాశమైలారం పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదఘటన రిస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. సంఘటనా స్థలంలో ఇప్పటికీ సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. మిస్సయినవారి వివరాలు లభించే వరకు రెస్క్యూటీమ్‌లు శోధన కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. ప్రస్తుతం ఇంకా 9 మంది ఆచూకీ లభ్యం కాలేదు. వీరి కోసం మృతదేహాల శేషాలు, వ్యక్తిగత వస్తువులు, ఆధారాలు అన్నింటినీ సేకరించి, అవసరమైన డిఎన్ఏ శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. డంపింగ్ చేసిన ప్రాంతంలో ప్రత్యేక బృందాలు శోధన కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 39 మంది మృతులను డిక్లయిడ్ చేశారు. ఇందులో 5 మంది గుర్తించని మృతదేహాలకు సంబంధించి రిపోర్టులు వచ్చే వరకు వేచి చూస్తున్నామన్నారు. డిఎన్ఏ టెస్టింగ్ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఫోరెనెక్స్ ల్యాబ్ నుండి వచ్చే డిఎన్ఏ రిపోర్టులు ఆధారంగా మృతుల గుర్తింపు చేపడుతున్నారు. ఇప్పటి వరకు 14 మంది మృతుల రిపోర్టుల కోసం నిరీక్షణ కొనసాగుతోంది.

### –బాధిత కుటుంబాలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం

పాశమైలారం వద్ద ప్రత్యేకంగా ఒక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ 11 మంది మిస్సింగ్ అయిన వ్యక్తుల కుటుంబీకులకు తాత్కాలికంగా వసతిని ఏర్పాటు చేశామన్నారు. వారికి అవసరమైన భద్రత, ఆహారం, ఆరోగ్య సదుపాయాలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు.

### గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తాత్కాలిక తక్షణ ఆర్థిక సహాయం

మృతి చెందిన కుటుంబాలకు రూ.1,00,000 చొప్పున, గాయపడ్డ వారికి రూ.50,000 చొప్పున తాత్కాలిక సహాయం వెంట వెంటనే అందజేస్తున్నామన్నారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించిన వెంటనే ఫ్రైజర్ అంబులెన్స్ ఏర్పాటుచేసి, పోలీస్ ఎస్కార్ట్‌తో వారి స్వగ్రామాలకు తరలించడం జరుగుతోంది.

### –ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

ప్రస్తుతం 23 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యేక వైద్య సిబ్బంది ఏర్పాటుచేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. మానసికంగా, శారీరకంగా వారికి సహాయపడే విధంగా అవసరమైన కౌన్సెలింగ్ సేవలు అందజేస్తున్నామన్నారు. ప్రమాదానికి గురైన ప్రతి కుటుంబానికి సమాచారం అందించడం జరుగుతోంది. వారు సహాయ కేంద్రానికి వచ్చిన వెంటనే డిఎన్ఏ శాంపిల్స్ సేకరించడం, వారి మృతుల సమాచారం సమర్పించడం జరుగుతోంది. పారదర్శకంగా మొత్తం ప్రక్రియ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

### –అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అధికారులు సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్, వైద్య, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఫారెన్సిక్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. తక్షణ ఆర్థిక సాయం, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లు, డిఎన్ఏ గుర్తింపు ప్రక్రియ ... అన్నింటిలోనూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రమాదం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి బాధిత కుటుంబానికి అన్ని రకాల భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన మిగిలిన మిస్సింగ్ వ్యక్తులను గుర్తించే చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశించారు.






# ఉద్యోగం చేయరు.. జీతం వదలరు!

## సంగారెడ్డి విద్యుత్ శాఖలో అధికారిణి నిర్వాకం

- 8 నెలలుగా ఇదే తంతు
- నెలరోజుల సంతకాలు ఒకేరోజు ?
- అడిగేవారు లేరన్న ధీమా
- సహకరిస్తున్న మరో ఉన్నత ఉద్యోగి
- ప్రతిఫలంగా డబ్బుల డిమాండ్
- అధికారిణికి వంత పాడుతున్న కొందరు ఉద్యోగులు
- సీఎండీకి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం
- ఇంత జరుగుతున్నా మాకేం తెలియదంటున్న అధికారులు
- నిద్రమత్తులో సంగారెడ్డి విద్యుత్ శాఖ
- విద్యుత్ శాఖలో అక్రమార్కులు ఆడిందే ఆట
- అభాసుపాలవుతున్నా పట్టింపు లేదా ?

**(సంగారెడ్డి ప్రతినిధి-సిరి న్యూస్):** విధులకు హాజరైతేనే ఏ ఉద్యోగికైనా జీతం ఇస్తారు. కానీ సంగారెడ్డి జిల్లా సౌత్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈఆర్ఓ ఆఫీసులో మాత్రం ఉన్నత స్థాయి అధికారులు విధులకు హాజరు కాకపోయినా ప్రతినెల జీతాలు చెల్లిస్తున్నారు. ఈఆర్ఓ ఆఫీసులో విజిలెన్స్ అధికారిగా పనిచేస్తున్న జేఏఓ గత 8 నెలలుగా విధులకు సరిగా రాకున్నా నెలలో ఒకరోజు వచ్చి రిజిస్టర్లో అన్ని రోజుల సంతకాలు చేసి ఆన్ డ్యూటీ లో ఉన్నట్టు హాజరు వేసుకుంటున్నారు. ప్రతిరోజు కార్యాలయానికి రావలసిన అధికారి ఈ విధంగా 8 నెలల నుండి విధులకు హాజరు కాకుండా నెలనెలా జీతం తీసుకోవడంపై పలువురు తోటి ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి ఈఆర్వో కార్యాలయంలో జేఏఓ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నఅధికారి ప్రతిరోజు కార్యాలయానికి రాకుండానే, డ్యూటీ సరిగా చేయకుండానే వేతనం పొందుతున్నారు. ఈమెకు వత్తాసుగా మరో ఉన్నతాధికారి ప్రతిఫలం ఆశిస్తూ ఆ అధికారిని విధులకు వచ్చిన రోజు హాజరు రిజిష్టర్‌లో సంతకాలు పెట్టిచ్చి యధావిధిగా అకౌంట్లో ఆ అధికారి జీతం వేయడం చర్చనీయాంశంగా మారింది. సహ ఉద్యోగులు ఎందుకు ఈ అధికారి రావడం లేదని అడిగితే ఈరోజు లీవ్ లో ఉన్నారని ప్రతిరోజు చెప్పటం గమనార్హం.

### ఒకేరోజు నెలరోజుల సంతకాలు..?

ఒక ప్రభుత్వ విద్యుత్ శాఖ అధికారికి సంవత్సరంలో 15 లీవుల కంటే ఎక్కువగా ఉండవు. కానీ ఈమె ప్రతిరోజు లీవ్ లోనే ఉండి అడిగిన రోజు మాత్రం లీవ్ అని చెప్పడం, నెలలో కార్యాలయానికి ఒక్క రోజు వచ్చి రిజిస్టర్ లో అన్ని సంతకాలు ఒకేసారి చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇష్టానురాజ్యంగా విధులకు హాజరుకాకుండానే నెలనెలా జీతాలు తీసుకోనడం ఆ అధికారి పనితనానికి నిదర్శనం. ఈ అధికారినికి తోడుగా సంగారెడ్డి అకౌంట్ సెక్షన్ లో మరో ఉన్నతాధికారి వత్తాసు పలకడం, ఆమె తరఫున వకాలతు పుచ్చుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఈ అధికారిని బాగోతం బయటపడుతుందని సహ ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆ అధికారిని ఎన్ని రోజులు లీవులో ఉంది,? ఎన్ని రోజులు విధులకు హాజరైంది? ఎన్ని రోజుల జీతం తీసుకుంటుందనేది తేటతెల్లమైపోతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యుత్ ఉద్యోగులు కోరుతున్నారు.

### ఫిర్యాదులు చేసినా స్పందన కరువు

ఈ విషయమై హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో సిఎండికి ఫిర్యాదులు చేసినప్పటికీ నిద్రమత్తులో ఉన్న విద్యుత్ శాఖ నేటి వరకు కూడా ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోకపోగా వారికే వత్తాసు పాడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అక్రమార్కుల నుంచి వచ్చే డబ్బుల ఆశపడి, ఉద్యోగం చేయకుండానే నెలనెలా జీతం వచ్చేటట్లు ఉన్నతాధికారులు సహకరించడం మరీ వింత. అక్రమంగా డబ్బు సంపాదించుకోవాలన్న దురుద్దేశంతో ఇలాంటి కొన్ని అక్రమ కార్యక్రమాలకు ఒడిగడుతున్నారు. జిల్లాలో ఎందరో నిరుద్యోగులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ప్రైవేటు పనులకు కూలి పనులకు వెళ్తూ జీవనాన్ని గడుపుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరయ్యే అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో విద్యుత్ శాఖ అభాసుపాలవుతుంది. ఇదే విషయమై ఇంచార్జి డీఈని సిరి ప్రతినిధులు ప్రశ్నించగా..

### గతాన్ని ఎందుకు వెలికితీస్తున్నారు

సంగారెడ్డి విద్యుత్ ఈఆర్ఓ కార్యాలయంలో విధులకు రాకుండా అక్రమంగా వేతనం పొందున్న విషయాన్ని సిరి పాత్రికేయులు ఇంచార్జి డీఈ లక్ష్మణ్‌ను వివరణ కోరగా అవన్నీ గతంలో ఎప్పుడో జరిగిన సంఘటనలని, వాటిని మళ్ళీ ఎందుకు బయటకు తీస్తున్నారని, అయిపోయిన వాటిని ఎందుకు అడుగుతున్నారని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇక్కడ అలాంటివి ఏమీ జరగలేదని, అన్ని సక్రమంగానే జరుగుతున్నాయని, అందరూ విధులకు హాజరవుతున్నారని చెప్పారు. ఒకవేళ విధులకు రాకుండా గైర్హాజరవుతున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలోనే ఈ విషయమై సిఎండికి ఎంక్వైరీ రిపోర్టు పంపించామని తెలిపారు.







### నిజమని తేలితే కఠిన చర్యలు –సాయినాథ్, ఎస్. ఈ సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్యాలయంలో ఓ అధికారిణి విధులకు దుమ్మా కొడుతూ నెలనెలా వేతనం పొందడం తన దృష్టికి రాలేదు. ఎవరైనా సరే డ్యూటీ చేస్తేనే జీతం వస్తుంది. ఎవరికి కూడా ప్రత్యేక అనుమతులు లేవు. ఒకవేళ డ్యూటీకి రాకుండా నెలనెలా జీతాలు తీసుకుంటున్న విషయం విచారణలో నిజమని తేలితే తప్పకుండా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.






# మంచుకొండల్లో.. మంచి భోజనం

## అమర్నాథ్ యాత్రికులకు అమృతాహారం

- రుచికరమైన తెలుగు భోజనం అందిస్తున్న సిద్దిపేట వాసులు
- ప్రారంభమైన తెలుగువారి భోజనం
- 2011 సంవత్సరంలో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ
- 15 సంవత్సరాలుగా అలుపెరుగని సేవలు చేస్తున్న అమర్నాథ్ అన్నదాన సేవా సమితి
- పర్యావరణ పరిరక్షణ కోసం మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ
- అయోధ్య బాల రాముని వద్ద కూడా అన్న ప్రసాద వితరణ
- ఆనందం వ్యక్తం చేస్తున్న యాత్రికులు

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** మంచు కొండల్లో..మంచి భోజనం అందించేందుకు సిద్దిపేట అమర్నాథ్ అన్నదాన సేవా సమితి మరోసారి యాత్రికుల కోసం తోడ్పాటునందిస్తుంది. అమర్నాథ్ యాత్ర కోసం సిద్దిపేట వాసులైన అమర్నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అందరూ క్షేమముగా ఉండాలని ప్రజా క్షేమ హోమము నిర్వహించి అన్నప్రసాదం ప్రారంభించారు. అమర్నాథ్ యాత్రికులకు ఏర్పాటు చేసిన మూడు అన్న ప్రసాద కేంద్రాల్లో రుచికరమైన తెలుగువారు బోజనాలు యాత్రికులు స్వీకరించి..వారి మనోభావాలను వ్యక్తం చేశారు. మేము అమర్నాథ్ యాత్రకు వెళితే చాలా ఇబ్బందులతో యాత్ర చేయాలని భయముతో వచ్చాము కానీ దాదాపు ఐదు రోజులుగా దక్షిణాది బోజనము లేకుండా నాలుక చచ్చుబడి రుచిని కోరుకొనే సమయములో బాల్తాల్ ప్రాంగణం లోకి ప్రవేశం కాగానే అమర్నాథ్ అన్నదానసేవా సమితి వారి తెలుగువారి భోజనం అని బ్యానర్ చూడగానే నాలుకకు రుచి వచ్చింది నోరు ఊరించింది గబగబ లంగర్ నంబర్ చూసుకొని లంగర్ లోకి రాగానే ఇక్కడి ఆహారాలను చూసి అబ్బా మా ఆరు రోజుల ఆకలి తీర్చుకున్న సంతోషం కలిగిందని..మీరు ఇక్కడ చేసిన ఏర్పాట్లు శుభకార్యాలలో నిర్వహించే విధముగా చక్కటి సోఫాలు, టీపాయిలు,రుచికరమైన ఆహారాలతో పాటూ..వేడి నీళ్ళు,శుచి శుభ్రం తో కూడిన వడ్డింపు చాలా నచ్చిందని ఇక్కడికి వచ్చే యాత్రికులకు వెలకట్టలేని భోజనం అందించడం ఆ అమరేశ్వరుడి ఆశీస్సుల వల్లే మీకు కలిగిందని,ఆ అమరేశ్వరుడి ఆశీస్సులతో మా యాత్రికుల ఆశీస్సులతో మీరు మీ సమితి వారు, మీమీ ప్రాంతం వారు ఎప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని దీవించారని,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వేల సంఖ్యలో లంగర్ చేరుకొని బోజనాలు స్వీకరించారని,అక్కడ లంగర్ లో సేవలు అందించడానికి వెళ్ళిన సమితి ఛైర్మెన్ చీకోటి మధుసూదన్, అధ్యక్షులు కాచం కాశినాథ్ కార్యవర్గ సభ్యులు చింత శ్రీనివాస్ సభ్యులు కార్తివాడ శ్రీకాంత్ లు తెలియజేశారు. ప్రతి సంవత్సరం అమర్నాథ్ యాత్రకు వెళ్లే సరుకుల లారీని హరీష్ రావు జెండా ఊపి ప్రారంభిస్తారు. 15 సంవత్సరాలుగా ఈ సేవా సమితి వారు పలు రకాలుగా ప్రజలకు సేవ చేస్తున్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా ప్రతి వినాయక చవితి పురస్కరించుకొని మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారు. అలాగే అయోధ్యలో బాల రాముని విగ్రహం ఏర్పాటు సమయంలో కూడా అక్కడికి వెళ్లి ఉన్న ప్రసాద వితరణ చేశారు. గత గోదావరి పుష్కరాల సందర్భంగా ధర్మపురిలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఇలా ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తూ తమ దాతృత్వాన్ని వారు తెలియజేస్తున్నారు.







# ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణ




**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** సిగాచి పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్చెరువు మండలం, పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించారు. స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ,అరవింద్ కుమార్, పరిశ్రమలు, కార్మిక శాఖ, స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్,అగ్నిమాపక శాఖ అధికారులతో పరిశ్రమలో అగ్నిమాపక శాఖ, పొల్యూషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పరిశ్రమల శాఖ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు, పోలీసులు, రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరిపారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలు, పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, సేఫ్టీ మెకానిజం నిర్వహణపై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు, డ్రైయర్లు, ఫైర్ ఫైట్ సిస్టం, ఉద్యోగుల రక్షణ మార్గాలు, ఇతర భద్రతా అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు మాట్లాడుతూ... ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు మృతుల వివరాలు మృతుల ఐడెంటిఫికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల కోసం





ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతోమాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం : సిఎస్ రామకృష్ణా రావు

**పటాన్ చెరువు,అమీన్ పూర్ సిరి న్యూస్ :** పటాన్ చెరు మండలం పాశమైలారం సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాదంలో బాధితుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలోని విచారణ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా రామకృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు, ఆవేదనలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు తగిన ఆదేశాలు జారీ చేశారు.



# సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

- సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరం
- యాజమాన్యం, కంపెనీ సేఫ్టీ అధికారులు, ప్రభుత్వం బాధ్యత వహించాలి
- బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి
- ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** సిగాచి పరిశ్రమలో జరిగిన సంఘటన పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి.సిగాచి పరిశ్రమలో జరిగినటువంటి ప్రమాదానికి యాజమాన్యం సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి సిపిఐ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు సికాచి పరిశ్రమలో ప్రమాదానికి గురైనటువంటి బాధితులను ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన సిపిఐ బృందం అనంతరం సికాచి పరిశ్రమకు సిపిఐ బృందంతో కలిసి ప్రమాదం జరిగినటువంటి వివరాలను పరిశ్రమ ఎండితో కలిసి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగాచి పరిశ్రమలో జరిగినటువంటి దుర్ఘటన ఇప్పటివరకు దేశంలో ఏ పరిశ్రమలో కూడా జరగలేదని దీనికి పూర్తి బాధ్యత పరిశ్రమ యాజమాన్యం సంబంధిత అధికారులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సేఫ్టీ అధికారులు లేబర్ కమిషనర్లు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు పరిశ్రమలో మొత్తం 220 మంది కార్మికులు ఉండగా వారిలో ఇప్పటికీ 37 మంది చనిపోగా 9 మంది శిధిలాల్లో గల్లంతయ్యారని అన్నారు. ఇంకా అనేకమంది వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని క్షతగాత్రులకు మెరుగైన చికిత్సను అందించాలని ఆయన అన్నారు. ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వం కమిటీలు వేయడం సరేందే కానీ ఇప్పటివరకు జరిగిన ప్రమాదాలలో కమిటీల ద్వారా కేసులు అయినాయి తప్ప సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని ఈ విధమైనటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండటం కోసం సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. సాక్షాత్తు పరిశ్రమ యాజమాన్యమే కార్మికులకు సంబంధించినటువంటి సంఖ్య లెక్కలు అడిగితే లేబర్ ఆఫీస్ లో కేవలం మేము సంఖ్య మాత్రమే ఇచ్చామని పేర్లు పూర్తి వివరాలు ఇవ్వలేమని ఒప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. వారికి ఎక్స్ గ్రేషియా ఎంత ఇచ్చినప్పటికీ ప్రాణాలు అయితే తీసుకురాలేమని చనిపోయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరిచారు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే కాకుండా ప్రతి పరిశ్రమలో సేఫ్టీ మెథడ్స్ సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రావడం కాకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద పవన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి ప్రకాష్ రావు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి శ్రీమాన్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, సహాయ కార్యదర్శి ఎంఏ రెహమాన్, ఆనంద్, ఎండి .మహబూబ్ ఖాన్, అశోక్ రెడ్డి, పాండు, మొయినుద్దీన్, ఆసిన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో కొణిజేటి రోశయ్య జయంతి



సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, అజాత శత్రువు, వివాదరహితుడు, ఆర్యవైశ్య భీష్మపితామహుడు గాంధేయవాది, కాంగ్రెస్ సిద్ధాంతమే తన జీవన విధానంగా జీవించిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం జిల్లా రెవెన్యూ అధికారి , యువజన సంక్షేమ అధికారి ఆధ్వర్యం లో జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బెజుగం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకోటి దయాకర్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శి నామ భాస్కర్, కోశాదికారి అమేటి భాస్కర్, సంగారెడ్డి యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్ పాల్గొన్నారు. కొణిజేటి రోశయ్య సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వానికి, సీఎంరేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి, దీనికి కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంతకిషన్ గుప్తాకి సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ధన్యవాదాలు తెలిపింది.

## జిల్లా పోలీసు కార్యాలయంలో కొణిజేటి రోశయ్య జయంతి

సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గారి 92వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. కొణిజేటి రోశయ్య భారత రాజకీయ వేత్త, ఈయన 1933లో గుంటూరు జిల్లా, తెనాలి మండలం, వేమూరు గ్రామంలో జన్మించారు. ఆయనకు చిన్నప్పటినుండే రాజకీయ లక్షణాలుండి విద్యార్థి నాయకునిగా ఎదిగాడు. 2009-2010, 2సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా, అదేవిధంగా 2011 - 2016 వరకు తమిళనాడు గవర్నర్‌గా, అనంతరం రెండు నెలల పాటు కర్ణాటక గవర్నర్‌గా (అదనపు బాధ్యత) పదవి భాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో అనేకసార్లు భారత జాతీయ కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా ఎన్నికయ్యారు. ఆయన రాజకీయ జీవితంలో అనేక మంత్రి పదవులను నిర్వహించారు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ. డానియోల్, యస్.బి. ఎస్ఐ యాదవ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గుమ్మడిదలలో

గుమ్మడిదల జులై 4 (సిరి న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య 92 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పురపాలక సంఘం గుమ్మడిదలలో మున్సిపల్ కమిషనర్ దశరథ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశించారు. మాజీ సర్పంచ్ తులసీదాస్ మాట్లాడుతూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పరిపాలన సాగించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాష్ట్ర గవర్నర్ గా ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోలు ప్రభాకర్, సంగీత, గ్రామ యూత్ నాయకుడు తుడుం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలి
- గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ



గుమ్మడిదల జులై 4 (సిరి న్యూస్) : వర్షాకాల సీజన్లో ప్రజలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా అన్ని శాఖల అధికారులు కంకణబద్ధులై పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ సూచించారు. శుక్రవారం గుమ్మడిదల పురపాలక సంఘ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు మరియు మున్సిపాలిటీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి కలిపి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్లో అనేక రకాలైన వ్యాధులు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యలుగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఈ సీజన్ లో మున్సిపల్ శాఖ పరిధిలోని సిబ్బంది తన వంతు బాధ్యతగా ప్రతి గ్రామంలో ఇబ్బందులు ఎదురు కాకుండా ప్రతి ఒక్కరు పని చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంబాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుధాకర్, ఈవో ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర



సదాశివపేట. జూలై 4 (సిరి న్యూస్): సదాశివపేటలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగన్నాథుని రథయాత్ర కనుల పండుగగా జరిగింది. శుక్రవారం నాడు సదాశివపేట పట్టణంలోని దుర్గ భవాని మందిరం నుండి మొదలైన యాత్ర శాస్త్రి రోడ్డు, బస్టాండ్, సుభాష్ రోడ్డు, గాంధీ చౌక్, మీదుగా బసవ సేవా సదన్ కు చేరుకోవడం జరిగింది. ఈ జగన్నాథ యాత్రలో మహిళలు పురుషులు చిన్నారులు విద్యార్థులు విద్యార్థినిలు భారీగా పాల్గొని భక్తిపాటలతో నృత్యాలతో అందరినీ అలరించేలా కనుల పండుగగా రథయాత్ర కొనసాగించారు. చివరగా బసవ సేవాసాధన చేరుకొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఇస్కాన్ టెంపుల్ సభ్యులు సదాశివపేటలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన జగన్నాథ రథం ఊరేగింపు సదాశివపేట పట్టణ వాసుల కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

# కొత్త సీసాలో పాత సార



- బీఆర్ఎస్ ప్రొసెసింగ్‌లపైనే శంకుస్థాపనలు
- మెదక్ మెడికల్ కాలేజీ తెచ్చింది మేము
- వంద పడకల నుండి 50కి కుదించారు
- 19 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి రాలేదు
- 25 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులను తీసుకొచ్చే దమ్ముందా?
- కేసీఆర్ చేసిన పథకాలనే చెప్పుకుంటున్నారు
- అంతం కాదు ఆరంభం దేనినైనా ఎదుర్కొంటాం
- అడిగిన వారిపై దౌర్జన్యాలు, కేసులు మానుకోవాలి
- ప్రజలు అమాయకులు కారు, ఎప్పుడు మోసపోరు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

## కాంగ్రెస్ పాలన

**రామాయంపేట జూలై 4 (సిరి న్యూస్) :** కొత్త సీసాలో పాత సారా పోసినట్లు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ యొక్క పథకాలను తమ పథకాలుగా నూతనంగా ప్రవేశపెట్టినట్లు చెప్పుకుంటున్నదని మెదక్ మాజీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు ఆమె రామయంపేట పట్టణంలోని టిఆర్ఎస్ నూతన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు జరిగి 19 నెలలు కావస్తున్న ఒక పైసా అభివృద్ధి జరగలేదని జరిగిందంతా శూన్యమైన అని ఆమె విమర్శించారు టిఆర్ఎస్ పార్టీ గతంలో చేసిన ప్రొసీడింగ్ ఇచ్చిన తెచ్చిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మళ్లీ ప్రారంభోత్సవాలు శిలాఫలకాలు శంకుస్థాపనలు చేస్తూ కొబ్బరికాయలు కొట్టడం హాస్యాస్పదమని ఆమె అన్నారు రామాయంపేట పట్టణంలో గత వారం నుండి 12 వార్డుల్లో వివిధ ప్రాంతాల్లో తన హాయంలో తీసుకువచ్చిన అభివృద్ధి పనులను ప్రొసిడింగ్ ఇచ్చి చేసిన పనులపై కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే నూతనంగా ప్రకటిస్తూ తామే తీసుకువచ్చినట్లు చెప్పుకోవడం ప్రారంభోత్సవాలు నిర్వహించడం విడ్డూరమన్నారు అన్నారు రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి కోసం టిఆర్పిఏ నుండి వచ్చిన 20 కోట్ల నిధుల నుండి 10 కోట్లకు ప్రొసిడింగ్ ఇచ్చిన అన్ని కార్యక్రమాలపై ఒక పైసా కూడా తీసుకురాకుండా కనీసం మంత్రులను ముఖ్యమంత్రిని కూడా కల్వకుండా సిద్ధంగా ఉన్న తన ఐయంలో ప్రొసీడింగ్ ఇచ్చిన కార్యక్రమాలపై ప్రారంభోత్సవాలు శిలాఫలకాలు కొబ్బరికాయలు కొట్టడం ఆమె ప్రశ్నించారు కెసిఆర్ హయంలో ఇచ్చిన అభివృద్ధి పనులను పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకొంటూ తాము చేసినట్లు పాత నిధులను వాడుకుంటూ కొత్త నిధులకు ఏమాత్రం కూడా తీసుకురావడం లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద అభివృద్ధి పనులకు గాని ఎలాంటి కొత్త నిర్మాణాలకు ఒక్క పైసా లేదని బహిరంగంగా చెప్పడం ఇది టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమాలని ప్రజల ముందుకు కాంగ్రెస్ చేసింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు కేబుల్ 33 నూతన ట్రాన్స్కో కార్యాలయాలను నిర్మించిన ఘనత తమరి అన్నారు సుమారు 30 కరెంటు కార్యాలయాలు నిర్మించినట్లు ఆమె తెలిపారు డబుల్ బెడ్ రూమ్ లకు కోటి రూపాయలతో రోడ్డు ప్రకటించి ప్రొసీడింగ్ ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అని ఆమె అన్నారు దానిపై కూడా ఎమ్మెల్యే తన గట్టు అభివృద్ధి ప్రకటించుకొని ప్రారంభోత్సవం చేశారన్నారు మీకే దమ్ముంటే నిలిచిపోయిన 25 కోట్ల ఎస్డిఎఫ్ నిధులను తీసుకువచ్చి చేసి చూపండి అభివృద్ధి చేయండి మేము కూడా హర్షిస్తామని ఆమె అన్నారు కెసిఆర్ పై అడ్డగోలుగా మాట్లాడితే అడ్డుకున్న వారిపై కేసులు పెట్టడం దౌర్జన్యాలు చేయడం ఏమిటని ఆమె ప్రశ్నించారు కేసులు దౌర్జన్యాలు మాని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి అభివృద్ధి కొరకు నిధులు తేవాలని ఆగిపోయిన రామాయంపేట 25 కోట్ల మెదక్ 50 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులు తేవాలని ఆమె డిమాండ్ చేశారు మెదక్కు మెడికల్ కాలేజీని అసెంబ్లీలో ప్రకటింపజేసి వంద పడకల నర్సింగ్ మెడికల్ కాలేజీని తీసుకురావడం జరిగిందని ఆమె సమావేశంలో ప్రొసిడింగ్ పేపర్ను చూపించడం జరిగింది దాన్ని మెదక్ ఎమ్మెల్యే తానే మెడికల్ కాలేజీ ప్రొసీడింగ్ తెచ్చినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు అంతేకాక 100 పడకల మెడికల్ కాలేజీని 50 పడకల కాలేజీ గా మార్చడం జరిగిందని ఆమె అన్నారు గత ప్రభుత్వంలో ఇల్లు కూడా రాలేదన్న వాదనపై ఆమె రామాయంపేట పేదవారికి 304 ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు రామాయంపేట మెయిన్ రోడ్డు మసీద్ నుండి గాంధీ వరకు 10 కోట్ల 84 లక్షల రూపాయలతో వేసే రోడ్డులో నష్టపోయే వారికి 54 ఇండ్లను కూడా నిర్వహించిన సంగతి తెలుసుకోవాలని ఆమె గుర్తు చేశారు రామాయపేటకు డివిజన్ ను డిగ్రీ కాలేజీని తీసుకువచ్చామన్నారు డివిజన్ తీసుకువచ్చిన ఇంతవరకు గెజిట్ రాలేదన్న విలేకరుల ప్రశ్నకు ఆ పని 19 నెల నుండి ఎమ్మెల్యే గారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు నడిపించవలసిందిగా చేయవలసిన బాధ్యత వారిదని ఆమె అన్నారు రామాయంపేట క్రీడల స్టేడియం గురించి అడిగినప్పుడు వాటికి సంబంధించి స్టేడియం నిధులు తిరిగి వెళ్ళిపోయాయని అది కూడా కాంగ్రెస్ అయం లేని జరిగిందని ఆమె ఆరోపించారు మండల పరిషత్ కార్యాలయంలోని పశువుల ఆస్పత్రి 50 సంవత్సరాల నుండి కూడా శిథిలవస్తులో ఉండి కూలిపోయిన విషయంలో ప్రశ్నించగా దానికి నిధులు కేటాయించామని కానీ ఇప్పుడు ఉన్న అధికారం నాయకులు పట్టించుకోవడంలేదని ఆమె అన్నారు ప్రజలు అమాయకులు కారని వారు ఎప్పటికీ మోసపోరని తగిన గుణపాఠం కాంగ్రెస్ పార్టీకి చెప్పడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ సి ఎస్ సి సి ఎస్ చైర్మన్ భాజీ చంద్రం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి మాజీ ఎంపీటీసీ ఎస్కే హైమద్ కొండల్ రెడ్డి సుధాకర్ రెడ్డి ఉమామహేశ్వర్ ఆస్నాద్దీన్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన

**అల్లాదుర్గం, జులై 4 (సిరిన్యూస్):** మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని స్థానిక ఎస్సై శంకర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంక రాజేశ్వర్ లు అన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శుక్రవారం అల్లాదుర్గంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థి దశ నుండి సన్మార్గంలో నడవాలని,మత్తు పదార్థాలు వాడడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని, జీవితాలు చిన్నాభిన్నం అయ్యే ఆస్కారం ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా విద్యార్థి దశ నుండే అవగాహన ఉండాలని కోరారు.విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకూడదని, మంచి మార్గంలో విద్య అభ్యసించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన చేశారు. సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దేవుళ్ళ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులున్నారు.

## కాంగ్రెస్‌తోనే సమగ్ర అభివృద్ధి

**అల్లాదుర్గం. జులై 4 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధ్యమని, పేద వర్గాలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల యువజన కాంగ్రెస్ నాయకులు ప్రభు, మాజీ సర్పంచ్ చెన్నప్పలు అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు హైదరాబాదులో జరిగే కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి పథంలో ఉంటుందని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బహిరన్ దిబ్బ కాంగ్రెస్ నాయకులు బసవేశ్వర్, వీరన్న, ఆంజనేయులు, పాపయ్య, తదితరులున్నారు.






## రాజ్యాంగ పరిరక్షణ పోరాటాలకు సిద్ధం కావాలి

- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ
- సీపీఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ
- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య

**మెదక్ టౌన్ జూలై 4 (సిరి న్యూస్) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సిపిఎం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కేవల్ కిషన్ భవనలో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేత, అరాచకాలు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. 1946 నుండి 1951 వరకు తెలంగాణ రైతాంగ సాయుద పోరాటం జరిగిందని గుర్తు చేశారు. ఈ పోరాట తొలి అమరుడి గా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. దోపిడి, అణచివేతల పై నిస్వార్థంగా, ధైర్యంగా పోరాడి ప్రజలకు స్ఫూర్తి నింపారని అన్నారు. నిజాం పాలనలో భూస్వాములు, దొరలు రైతులను, కూలీలను దోపిడీ చేస్తూ, వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులతో అణచివేశరని తెలిపారు. జనగామ జిల్లా కడవెండి గ్రామంలో విసునూరు రామ చంద్రారెడ్డి తల్లి జానకమ్మ దొరసాని లేవీ కోసం రైతులను, వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను పెట్టే చిత్ర హింసలను తట్టుకోలేక సమ్మెకు దిగారని, తమ సమస్యలపై 1946 జులై 4 న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న ప్రజలపై విసునూరు దేశ్‌ముఖ్ రామ చంద్రారెడ్డి గూండాలు గడి గోడలపై నుండి కాల్పులు జరిపారని, గూండాల తుపాకీ గుళ్ళకు ఎదురొడ్డి దొడ్డి కొమురయ్య నేల కొరిగరని అమరుడయ్యారన్నారు.వ్యవసాయ సంక్షోభం, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, బలవంతపు భూ సేకరణ వంటి సమస్యలు రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయని అన్నారు. సామాజిక సమానత్వం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం, కుల, వర్ణ వివక్షలు, సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరంకుశ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగన్ని మార్చాలని కుట్రలు చేస్తుందని అన్నారు. మానుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని చూస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను మర్చి పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ మాట్లాడుతూ కొమురయ్య మరణం వేలాది మంది గ్రామస్తులనే కాదు, నిజాం సంస్థానంలోని ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చి సాయుధ పోరాటానికి సిద్ధం చేసిందన్నారు. కొమురయ్య కేవలం 19 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను అర్పించాడని, యువత సామాజిక మార్పు కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా గొంతెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే. మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ నాయకులు యశోద, దుర్గ, కవిత, యాదగిరి, అలీ, సత్యం, శ్రీదేవి పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు




**పెద్దశంకరంపేట, జూలై 4 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట మండల్ కమలాపూర్ గ్రామంలో నిన్న జరిగిన హత్యకేసును 24గంటల్లో ఛేదించిన అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి, నిందితున్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. పోలీసుల కథనం ప్రకారం దర్యాప్తు అనంతరం బయటపడిన విషయం మృతుడు తోట సుధాకర్ గ్రామం కమలాపూర్ యొక్క భార్య గత రెండు సంవత్సరాల క్రితం చనిపోయింది. సుధాకర్ కి 13 సంవత్సరాల కొడుకు కలదు ఇతడు పోలియో వ్యాధి వల్ల లేవలేని స్థితిలో ఉన్నారు. మూడు సంవత్సరాల కూతురు కలదు మృతుడు తన భార్య చనిపోయిన నుండి మద్యానికి బానిసై రోజు ఆటో నడుపుతూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించి ఇంటికి వచ్చి తండ్రితో తల్లితో గొడవపడేవాడు అతని తల్లి మానెమ్మ శనివారం వైద్య చికిత్సల కోసం తన పెద్ద కొడుకు సాయిలు వద్దకు హైదరాబాద్ వెళ్ళింది. తేదీ 02.07.2025 రోజు మృతుడు మద్యం సేవించి రాత్రి 9 గంటలకు ఇంటికి వచ్చి తండ్రితో గొడవపడి బూతు మాటలు తిడుతూ రూ.30000 ఇవ్వు లేదంటే తెల్లవారి సరుకు నిన్ను చంపుతాను అని బెదిరించినారు. మృతుని మాటలకు తండ్రి అయిన తోట చిన్న నరసింహులు విసుగు చంది తన కొడుకుతో ఎప్పటికైనా తన ప్రాణానికి ప్రమాదం ఉందని ఎలాగైనా వీళ్లు కడతేర్చాలని నిర్ణయించుకున్నాడు దాంతో తన ఇంట్లో ఉన్న రోకలి బందను తీసుకొని ఇంట్లోనే పెద్ద ఇంట్లో పడుకున్న సుధాకర్ తలపై కొట్టి. గాయంతో సుధాకర్ తండ్రిని తిడుతుంటే తండ్రి సుధాకర్ను బయటకెళ్ళి పడుకోమని వరండాలో పరిచి అక్కడికి తీసుకెళ్లి పడుకోబెటడు తర్వాత కూడా కుమారుడు బూతులతో తిడుతూ ఎలాగైనా చంపేస్తాను అని అనగా కోపంతో తండ్రి నర్సింలు అదే రోకలి తీసుకొని సుధాకర్ తలపై రెండు మూడు కొట్టినాడు రక్తగాయాలతో సుధాకర్ అక్కడికక్కడే చనిపోయాడు. ఈ కేసును 24 గంటల్లోనే ఛేదించిన పెద్ద శంకరంపేట పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు పంపిస్తున్నట్టు సిఐ రేణుక రెడ్డి ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు..

## మల్లికార్జున్ ఖర్గే సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దశంకరంపేట జూలై 4 (సిరి న్యూస్)** మధ్యాహ్నం 3 గంటలకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి నేతలతో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు గ్రామస్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. నాయకులు. ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ బస్సును పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్



**చేగుంట జులై (సిరి న్యూస్) :** రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం ప్రహసనంగా ఉందని, విద్యార్థులకు ప్రయాణికులకు, సరిపడే బస్సు లేవని, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు, ఆర్టీసీ బస్సు చేగుంట నుండి భూ0పల్లి కు తిరుగు ప్రయాణంలో, ఆర్టీసీ బస్సును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో బస్సును పరిశీలించారు, అనంతరం బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థినిలు, ప్రయాణికులతో మాట్లాడుతూ, బస్సులు సమయానికి వస్తున్నాయా సరిపోయే సీట్లు దొరుకుతున్నాయని అడిగారు, ఇందుకు విద్యార్థులు మాట్లాడుతూ, మాకు పాఠశాల సమయానికి బస్సులు రావడం లేదని, సీట్లు దొరుకుతలేవని దీని ద్వారా మాకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థిని విద్యార్థులు, ప్రయాణికులు తెలిపారు,, దీనికి స్పందించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక బస్ డిపో డిఎం తో మాట్లాడి పాఠశాల సమయానికి బస్సు వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## వంట మనిషి కోసం దరఖాస్తులు




**చేగుంట జులై 4 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రం లోని మోడల్ స్కూల్ లో గల హాస్టల్ లో ఒక హెడ్ కుక్, ఒక అసిస్టెంట్ కుక్,పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు, హెడ్ కుక్,నియామకానికి పదవ తరగతి అర్హత అని , అసిస్టెంట్ కుక్ కి ఏడవ తరగతి అర్హత అని, ఆసక్తి కలిగిన వారు, ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, చివరి తేదీ ఈ నెల జూలై 9 లోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యజమాన్యం ఇంచార్జ్ శ్రీవాణి తెలిపారు. ఆసక్తి కలవారు ఫోన్ నెంబర్ 6300981605 స్వాతి కేర్ టేకర్ ను సంప్రదించగలరు తెలియ చేసారు.

## ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన



**అల్లాదుర్గం, జూలై 4 (సిరి న్యూస్) :** ఆయిల్ ఫామ్ పంట వేసుకోవడం వల్ల రైతులు అధిక లాభాలు అర్జించవచ్చని లీవ్ ఫామ్ కంపెనీ టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ వైయస్ రంగనాయకులు సూచించారు. శుక్రవారం అల్లాదుర్గంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసుకుని, తర్వాత మూడు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతరం ప్రతి 20 రోజులకు ఒకసారి రైతులకు ఆయిల్ ఫామ్ పంటతో ఆదాయం పొందవచ్చని తెలిపారు. కోతుల, పందుల బెడద, ఉండదని రైతులు దీనిపై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఏఈఓ నవీన్ కుమార్, లీవ్ ఫామ్ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.





• పలు గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

# గురుకుల విద్యార్థుల వసతి బాగుండాలి

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్) :** విద్యార్థుల వసతులు బాగుండాలని,చదువుపై విద్యార్థులు దృష్టి పెట్టాలని, అధికారులు గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల,జూనియర్ కళాశాలను..సిద్దిపేట పట్టణ పరిధిలోగల పాత ఎల్లంకి ఇంజనీరింగ్ కాలేజీలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతి బాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను.. సిద్దిపేట పట్టణ పరిధిలోగల పాత ఇస్లామీయ కాలేజీలో కొనసాగుతున్న తెలంగాణ అల్ప సంఖ్యకుల బాలికల గురుకుల పాఠశాలను..సిద్దిపేట అర్బన్ మండలం కే సి ఆర్ నగర్ లో గల మహాత్మా జ్యోతి బాపూలే బాలుర గురుకుల,జూనియర్ కళాశాలను..అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులో గల మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలల ను ఆకస్మికంగా పరిశీలించారు. వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



# రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**సిద్దిపేట కలెక్టరేట్, జూలై 4 (సిరి న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశం మందిరంలో రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హైమావతి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి రాష్ట్రం లో ఆర్థిక మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హైమావతి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిబిసి డి ఓ నాగరాజమ్మ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏ అవసరం ఉన్నా మీకు నేనున్నా

• ఇష్టపడే చదివి మంచి స్థాయికి ఎదగాలి
• ఏసీపీ రవీందర్ రెడ్డి

**సిద్దిపేట ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** ఏ అవసరం ఉన్నా..నేను మీకున్నా..అంటూ విద్యార్థులకు భరోసా ఇచ్చారు ఏసిపి రవీందర్ రెడ్డి. పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం బాల సదనం ను సందర్శించి, పిల్లలను ఆప్యాయంగా పలకరించి,వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ పంపించిన నోట్ బుక్స్, పెన్నులు, పండ్లను అందజేశారు. ఇష్టపడి చదివి మంచి పేరు సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, విద్యాసాగర్, ప్రవీణ్ కుమార్, బాలసదనం సూపరిండెంట్ ప్రతిభ, వార్డెన్ రజిత, సిడబ్ల్యూఓ భాగ్య, వార్డు ఆఫీసర్ పూజ, వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్,రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, శిశు గృహ మేనేజర్ రాజు, సోషల్ వర్కర్ రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

• సీఎస్ రామకృష్ణా రావు వెల్లడి

**పటాన్ చెరువు, అమీన్ పూర్, జులై 4 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండలం పాశమైలారం సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాదంలో బాధితుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు ఆధ్వర్యంలోని విచారణ బృందం సందర్శించింది. ఈ



సందర్భంగా రామకృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు, ఆవేదనలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

# సీఎస్ఐ చర్చ్ అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాం

• ఇన్‌చార్జి బిషప్ రూబెన్ మార్క్



**మెదక్ టౌన్ జులై 4 (సిరి న్యూస్) :** మెదక్ సీఎస్ఐ చర్చ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని మెదక్ ఇంచార్జీ బిషప్ రూబెన్ మార్క్ తెలిపారు. నూతనంగా మెదక్ సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో నిర్మించిన దుకాణ సముదాయాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్ఐ సంఘం అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సీఎస్ఐ సంఘం సేవా కార్యక్రమాలు మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విన్సన్, మెదక్ డయాసిస్ ట్రెజరర్ విమల్ సుకుమార్, మినిస్టీరియల్ సెక్రటరీ జయానంద్, లే సెక్రెటరీ ప్రభు కిరణ్ కుమార్, మెదక్ డిసిసి చైర్మన్ జార్జ్ ఎబినైజర్ రాజ్, ప్రాపర్టీ సెక్రటరీ మంత్రి సాల్మన్ రాజ్, మెదక్ ప్రెస్ బీటర్ ఇంచార్జి శాంతయ్య, చర్చ్ కమిటీ సభ్యులు గంట సంపత్, గెలాన్ చిత్తరంజన్, సామ్సన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**చేగుంట జూలై 4 (సిరి న్యూస్) :** మండలంలోని కాంగ్రెస్ నాయకులు, ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, హాజరవుతున్నందున మండలం లో ఉన్న ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. రానున్న సంస్థ గత ఎన్నికలపై, ఈ సమావేశంలో దిశా, నిర్దేశం చేస్తారణి అభిప్రాయంతో నాయకులు తరలి వెళ్లారు. ఈ సమావేశనికి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పెట్ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, చౌదరి శ్రీనివాస్, స్టాలిన్ నర్సిములు,యూవ నాయకులు సంద్రుగుశ్రీకాంత్, అయిత పరంజ్యోతి, బాలిరెడ్డి, ఆగామయ్యా, గ్రామ స్థాయి అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, తరలి వెళ్లారు.

# దగాపడ్డ కళాకారుడు



**సిద్దిపేట టౌన్, జూలై 4 (సిరి న్యూస్) :** దగాపడ్డ కళాకారుడా.. ఛలో మెదక్ అంటూ ఉద్యమ కళాకారుల వేదిక గర్జించింది. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సంబంధిత గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు మద్దెల నర్సింలు మాట్లాడుతూ ఈనెల 13న మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో జరగబోయే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారులు అందరూ అధిక సంఖ్యలో బయలుదేరి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం కోసం నిస్వార్థంగా తమ కళాలను.. గలాలను విప్పి యావత్ తెలంగాణ ప్రజలను చైతన్య పరచి,రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన ఉద్యమ కళాకారులు రాష్ట్రము ఏర్పడ్డాక గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారధిలో అర్హులైన ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రభుత్వమైనా ఉద్యమ కళాకారులను గుర్తించి తక్షణమే ఉద్యోగాలు ప్రకటించి,దగాపడ్డ కళాకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండకాడి గణేష్, ఉద్యమ కళాకారులు కళా ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రవల్లి శీనువాస్, గుండెల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర




• పీడీఎస్‌యూ
జిల్లా అధ్యక్షులు సురేష్

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్) :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి ఎస్ యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 7200కోట్లు విడుదల చేయాలని డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీలో 72 గంటల బందు జిల్లాలో సక్సెస్ ఈ సందర్భంగా పట్టణంలో ఐబి నుండి న్యూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం పక్కాగా ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని నమ్మబలికిన రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా ఆ పథకాన్ని ఎత్తివేసే కుట్రలకు చేస్తుంది. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు నేరుగా విద్యార్థుల అకౌంట్లోనే రియంబర్స్మెంట్ డబ్బులను వేస్తామని చెబుతుంది. ఈ చదువులు చదివే విద్యార్థులు ముందే కాలేజీలకు రియంబర్స్మెంట్ డబ్బులను కట్టాలని నిబంధనలు పెట్టారు. ఇదే అదును చూసుకొని రియంబర్స్మెంట్ డబ్బులను ముందే విద్యార్థుల దగ్గర ప్రైవేట్ డిగ్రీ కాలేజీలు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో ఉన్న ప్రతిష్టాత్మక ఉమెన్స్ కాలేజ్, నిజాం కాలేజ్, సిటీ కాలేజ్, సికింద్రాబాద్ పీజీ, కాలేజ్ సైఫాబాద్ పీజీ కాలేజ్, అదేవిధంగా జిల్లాల్లో ఉన్న వివిధ ప్రతిష్టాత్మక ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు సంపాదించిన పేద విద్యార్థులు వేల రూపాయలను ముందే కడితే గాని సీటు వచ్చే అవకాశం లేదు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ ఇప్పటికీ ఎప్పుడు విడుదలవుతాయో అర్థం కాని పరిస్థితిల్లో ముందే రియంబర్స్మెంట్ డబ్బులును కాలేజీలకు విద్యార్థులు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థులకు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇది పూర్తిగా రియంబర్స్మెంట్ ఎత్తివేసి కుట్రలో భాగంగానే పద్ధతి ప్రకారం జరుగుతుంది. రేవంత్రెడ్డి సర్కార్ రియంబర్స్మెంట్ పథకం ఎత్తివేసే కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలి. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ నాయకులు ఎం ప్రవీణ్ సిద్ధు అనిల్, సమీ, షరీఫ్, సందీప్, ఆకాష్, తుకారం, శ్రీకాంత్, హర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తికి తీర్చేందుకు కృషి

• బోర్ పనులను ప్రారంభించిన
మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్

**సదాశివపేట. జులై 4 (సిరి న్యూస్) :** సదాశివపేటలోని 16వ వార్డులో మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ బోరు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డులోని ప్రజల దాహార్తిని తీర్చడానికి జనరల్ ఫండ్ ద్వారా 1,60,000లతో బోరు పన్నులను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ వార్డులోని ప్రజలకు ఈ బోరు వేయడం ద్వారా నీటి సమస్యను కొంతమేరకు తీర్చడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్, ఇంద్రమోహన్ గౌడ్, ఆకుల శివ, నాయకులు కొత్త గొల్ల కృష్ణ, పిల్లిగుండ్ల వీరేశం,ముబీన్,నసీర్ , నాగుల విజయకుమార్, బరాడి శివ, శమీ, కిరణ్, కాజా తదితరులు పాల్గొన్నారు.



# కంది నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా సందర్శన



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవాాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికి కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ కి తెలియజేసారు. వారికి ఖైదీలతో వారికి సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ, కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య , జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి ఘటనలో 38మంది మృతి

▪ కలెక్టర్ ప్రావీణ్య

**పటాన్ చెరువు, జూలై 4 (సిరి న్యూస్):** పాశమైలారం సిగాచీ పరిశ్రమ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 38మంది మృతిచెందినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. 31 మంది మృతదేహాలను గుర్తించామని వివరించారు. ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. 12 మంది కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం 23 మంది చికిత్స పొందుతున్నారని, ఇంకా 9మంది ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.

**పాశమైలారం ఘటన.. ఒకే గ్రామానికి చెందినవారు మృతి**

పాశమైలారం రసాయనిక పరిశ్రమలో జరిగిన పేలుడులో బీహార్ లోని అమర్తాపోస్ట్ గ్రామానికి చెందిన నాగపాశ్వాన్, దీపక్, దిలీప్ అనే ముగ్గురు మూడురోజుల క్రితం మృతిచెందారు. వారి మృతదేహాలను డీఎన్ఏ పరీక్షల తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు. నాగపాశ్వాన్ మృతదేహాన్ని గురువారం రాత్రి పటాన్ చెరువు ప్రభుత్వాస్పత్రి నుంచి తరలించగా, దీపక్, దిలీప్ మృతదేహాలను శుక్రవారం అంబులెన్స్ లో తీసుకెళ్లారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు మృత్యువాతపడడం తో ఆ గ్రామం లో విషాద ఛాయలు అలముకున్నాయని తెలుస్తోంది.



**మృతిచెందిన భీంరావు కుటుంబ సభ్యులకు రూ.లక్ష నగదు అందజేత**

పాశమైలారం సిగాచి పరిశ్రమలో మృతి చెందిన భీంరావు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పటాన్ చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.లక్ష నగదును అందజేశారు. మృతుడు భీంరావు కు భార్య సోని, 5 నెలల పాప ఉన్నారు. శుక్రవారం నాడు భార్య సోనికి నగదును అందజేసి అంబులెన్ లో పోలీసుల సహకారంతో మృతదేహాన్ని తరలించారు.

# నర్సరీల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వద్దు

**ఝరాసంగం జులై 4 (సిరి న్యూస్) :** నర్సరీల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించరాదని ప్రతి నర్సరీలో మొక్కలు పెరిగే విధంగా చూసుకోవాలని ఉపాధి హామీ ఏపిడి బాల్ రాజ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా వివిధ మూలతో కూడిన పూల మొక్కలను పెంచాలన్నారు. త్వరలో నిర్వహించే సామాజిక తనిఖీ బృందానికి



ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ సహకరించారు. గ్రామాలకు వచ్చే సామాజిక తనిఖీ బృందాలు ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సుధాకర్, ఎంపీ ఓ స్వప్న, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు రక్తదాన శిబిరం

**సంగారెడ్డి మున్సిపాలిటీ ( సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని రైతుబజార్ ఎదురుగా ఉన్న సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సాహితీ రాము జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ శిబిరాన్ని జులై 5, టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రక్తదానం మహత్తరమైన సేవ. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం ఒక్కసారి రక్తదానం చేయాలని" ప్రజలకు పిలుపునిచ్చారు. సాహితీ హాస్పిటల్ తీసుకుంటున్న సామాజిక బాధ్యతల చర్యలు అభినందనీయమని తెలిపారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ, రక్తం అవసరమైన వారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని, ఆసక్తి ఉన్న దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయవచ్చని కోరారు.

# భారీ బహిరంగ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**సదాశివపేట. జులై 4 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలోని బహిరంగ సభకు సదాశివపేట మరియు మండలంలో నాయకులు భారీగా తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. బహిరంగ సభకు సదాశివపేట పట్టణం మరియు మండలం నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. సదాశివపేట పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, చాట్ల సిద్దన్న, మాజీ కౌన్సిలర్లు నాగరాజు గౌడ్, గుండు రవి, ప్రసన్న శంకర్ గౌడ్, నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మఠం వీరన్న స్వామి, విట్టల్, ఒగ్గు శ్రీనివాస్, రాఘవేందర్, యేసు తదితరులు సభకు వెళ్లడం జరిగింది.

**కొండాపూర్, జులై 4 (సిరి న్యూస్) :** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలోని బహిరంగ సభకు కొండాపూర్ మండలంలో నాయకులు భారీగా తరలి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం సభకు ముఖ్యఅతిథిగా మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారు. బహిరంగ సభకు కొండాపూర్ మండలం నుండి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, శ్రీకాంత్ గౌడ్, నర్సింలు, మామిడి పల్లి అనిల్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు తదితరులు సభకు తరలి వెళ్లడం జరిగింది.



**అమీన్ పూర్ జులై 4 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎల్బీ స్టేడియం లో నిర్వహించే గ్రామ స్థాయి అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన సభకు కు పెద్ద ఎత్తున బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం కు భారీ కాన్వాయ్ గా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే నేతృత్వంలో నిర్వహించే ఈ సభకు పెద్ద సంఖ్యలో మున్సిపల్ నుండి తరలి వెళ్తున్నామని అన్నారు. పార్టీ బలోపేతానికి సంబంధించి తెలిపే ప్రతి అంశాన్ని తూచ తప్పకుండ విని అమీన్పూర్ మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి కాటా శ్రీనివాస్ గౌడవుచనల మేరకు తాము సహాయ శక్తులు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ ఆలయ చైర్మన్ సుధాకర్, ముఖ్య కార్యదర్శి దండు రమేష్ యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె రవీందర్, బిక్షపతి, రాజు, గొల్ల మల్లేష్, మున్నా, దొంతి అశోక్, దేవదానం, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కె ఎస్ జి యువసేన మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సమావేశానికి భారీగా తరలిన నేతలు

**రాయికోడ్, జులై 4 (సిరిన్యూస్) :** హైదరాబాద్ ఎల్బీ నగర్ లో ఏ.ఐ.సీ.సీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి రాయికోడ్ మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు పార్టీ అధ్యక్షులు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి యూత్ కాంగ్రెస్ తాజమాజి అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు కేదారినాథ్ పాటిల్, మహంకాళి, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. శుక్రవారం శ్రీ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా కి సమీపములోవున్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా గ్రంధాలయ చైర్మన్ మాట్లాడుతూ .... దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్నీ అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు . తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అనిపేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాధలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో వీరుల జయంతి, వర్ధంతిలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి జగదీష్ ,వెనుకబడిన తరగతుల కులసంఘం నాయకుల అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, పుష్ప నగేష్ యాదవ్, బీరయ్య యాదవ్ ప్రభు గౌడ్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితర కుల నాయకులు పాల్గోన్నారు.




**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్) :** తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన వీరుడు దొడ్డి కొమురయ్య స్పూర్తితో జిల్లా లో భూ పోరాటాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం బానిస బతుకులకు వ్యతిరేకంగా సామాన్య జనం నడిపిన చైతన్య జ్వాల.. తెలంగాణ సాయుధ పోరాటం అని జయరాజు పేర్కొన్నారు. దొరల పాలనను, నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసిన చరిత్ర.. తెలంగాణ సాయుధ పోరాటానికి ఉందని వెల్లడించారు. ఆ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నిలిచారన్నారు. పేదల బతుకులు, కార్మికుల బతుకులు ఇంకా మారలేవని నేటికి వెట్టి చాకిరే చేస్తున్నారని, సమానత్వం, చట్టాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, వాటి కొరకు మరో పోరాటాలు చేయుటకు ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. భూసేకరణ కమ్యూనిస్ట్ ల పోరాటం వచ్చిన భూములను నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల నుండి బలవంతంగా తీసుకొని వారిని రోడ్డు పలు చేస్తున్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నది. జిల్లా లో పెదలకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు,భూ సమస్యలు పరిష్కరం అయ్యే వరకు పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, జీ.సాయిలు,యం.నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు రాజయ్య, రమేష్ గౌడ్, శివ, కుమార్, సునీత తదితరులు పాల్గొన్నారు.



# మల్లికార్జున్ ఖర్గే సమావేశానికి భారీగా తరలిన శ్రేణులు

**మ్మడిదల జులై 4 (సిరి న్యూస్):** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు నిర్వహించే సమావేశానికి గుమ్మడిదల పారిశ్రామిక వాడ ప్రాంతం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో పార్టీ అధ్యక్షు లు పుట్ట నర్సింగారావు ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో హైదరాబాదులోని ఎల్బీనగర్ స్టేడియం లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన కాం గ్రెస్ సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్ళినారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై భారీ సంఖ్యలో కార్యకర్తలు సమావేశానికి హాజరు కావ డం జరిగిందని ఆయన తెలిపారు. పటాన్ చెరువు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బొంతపల్లి వీరభద్ర స్వా మి ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ వైస్ చైర్మ న్ సురభి నాగేందర్ గౌడ్, మద్ది వీరారెడ్డి, మాజీ సర్పంచ్ తులసీదాస్, పడమటి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ బాలకృష్ణ గౌడ్, జయశంకర్ గౌడ్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆందోల్, జులై 4 (సిరి న్యూస్):** ఆందోల్ గ్రామం నుండి చలో ఎల్బి స్టేడియం బహిరంగ సభకు బహిరంగ సభకు అందోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షుల సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం అందోల్ నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న గౌరవ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు బయలుదేరిన అందోల్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ నినాదాలు చేసుకుంటూ సభకు తలిరివెళ్ళారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ తోట్ల మమతరామ కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ తుడుం రాములు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాచకొండ శివ గౌడ్, కొటాల కిష్టయ్య,ప్రభాకర్ , ఏలగోరి సత్యం , కుమ్మరి నర్సింలు, దివిటి ప్రకాష్, సంపత్ ముదిరాజ్, పెండా అరవింద్, విట్టల్ ,బోయిని రాములు, పుర్ర శ్రీనివాస్, మ్యతారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





**ఆందోల్ జులై 4 (సిరి న్యూస్):** జోగిపేట నుండి చలో ఎల్బి స్టేడియం కీ మల్లికార్జున కరిగే బహిరంగ సభకు జోగిపేట నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షుల సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశానుసారంతో జోగిపేట నుంచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళన సభకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న గౌరవ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు తప్ప లేదని ఆయన పలికారు, అంతేకాకుండా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎన్నో అభివృద్ధి పనులు మా నియోజకవర్గంలో ప్రతి ఒక్క విద్యాలయాలు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి చేశాడు అని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై దామన్న అనీ నినాదాలు చేసుకుంటూ సభకు తలిరివెళ్ళారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పట్లొళ్లా రేఖ ప్రవీణ్ , అల్లే శ్రీకాంత్ , ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుం యాదయ్య, సత్యం, శేఖర్, పోచయ్య, దాకూరి శ్రీనివాస్, చోటు ఖాన్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

**పటాన్ చెరువు, జూలై 4 (సిరి న్యూస్) :** మత సామరస్యానికి, త్యాగనిరతికి మొహర్రం పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హిందూ, ముస్లిం సోదరులు కలిసి నిర్వహించుకునే పండుగ మొహర్రం అన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం నుంచి నేటి సమాజం తెలుసు కోవాల్సింది ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, షకీల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.




## ఐటీసీ పరిశ్రమలో ఐఎన్టీయూసీపై బీఆర్టీయు ఘనవిజయం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 4 (సిరి న్యూస్) :** హైదరాబాద్ లో బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఐటీసీ కంపెనీ లో శుక్రవారం రోజు యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ పై బిఆర్ఎస్ అనుబంధ సంఘం బిఆర్ టి యు ఘన విజయం సాధించింది. ఐఎన్టీయూసీ అధికార మదంతో కార్మికులను వివిధ భ్రమల్లో పెట్టి గెలవాలని చూసింది. కార్మికుల సమస్యల మీద పనిచేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని భావించింది. రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ నిచ్చి కార్మికుల కోసం చేసే పని గ్రహించిన కార్మికులు నిరంతరం కార్మికులు అండగా ఉండే బిఆర్ టి యున్ని గెలిపించారు. ఐ ఎన్ టి యు యూనియన్ ప్రెసిడెంట్ జి.సంజీవరెడ్డి అనుభవం ఉన్న మాజీ మంత్రి అని ఆయన గెలిస్తేనే మన పరిశ్రమ ఉంటుందని ఉత్తర ప్రగల్బాలు పలికారు. కానీ నిరంతరం కార్మికులలో భాగంగా ఉండే జి.రాంబాబు యాదవ్ గారిని యూనియన్ ఎలక్షన్ లో గెలిపించరు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం కార్మికులను ఉద్దేశించి నూతనంగా గెలిచిన రాంబాబు యాదవ్, కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.